## ఈటల రాజేందర్



హుజురాబాద్ నియోజకవర్గ శాసన సభ్యునిగా, తెలంగాణా ప్రజానీకానికి ఆరోగ్య సేవలను పర్యవేక్షించే మంత్రిగా వున్న రాజేందర్ గారు ప్రగతిశీల ప్రజాస్వామిక ఆలోచనలున్న మేధావి. ఇంతకు ముందు ఆర్థిక మంత్రిగా కూడా తన సేవలను అందించి ఒక ఉత్తమ మంత్రిగా ప్రజా ప్రశంసలను పొందారు.



## డాక్టర్ సిహెచ్. మోహనరావు

హుజురాబాద్ లో జన్మించి, అక్కడి ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో విద్యనభ్యసించి, ఒక ప్రముఖ శాస్త్రవేత్తగా ఎన్నో ప్రయోగాలకు నాంది పలికి, ప్రపంచమంతటా తెలంగాణా ఖ్యాతిని చాటిన హేతువాద మేధావి మోహనరావు గారు.

## ప్రొఫెసర్ ఏ. రామచంద్రయ్య



వరంగల్ లోని సుప్రసిద్ధ సాంకేతిక సంస్థ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్.ఐ.టి) లో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, సైన్సు ను ప్రజల చెంతకు చేర్చటానికి, సైన్సు పేరుతో వ్యాపిస్తున్న తప్పుడు ప్రచారాలను ఎదుర్కోవటానికి నిరంతరం కృషి చేస్తున్న మేధావి రామచంద్రయ్య గారు. 'ఈనాడు' వంటి దినపత్రికల్లో, చెకుముకి లాంటి మాసపత్రికల్లో వీరు అందిస్తున్న శాస్త్రీయ సమాచారం తెలుగు ప్రజలకు ప్రామాణిక విజ్ఞానంగా వుంది.

## పి. దేవి



మహిళల హక్కులకోసం నేడు బలమైన గొంతుకను వినిపిస్తున్న ఉద్యమకారుల్లో దేవి గారు ముందువరసలో వున్నారు. తప్పుడు భావజాలాన్ని ప్రజల్లో వ్యాప్తి చేస్తున్న వారిని, వారెంతటివారైనా సరే, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా నిలదీస్తూ ప్రజానీకాన్ని చైతన్యవంతం చేస్తూ ఒక సాంస్కృతిక కార్యకర్తగా తన కృషిని కొనసాగిస్తున్నారు.

## ఎస్. చంద్రయ్య



భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ భావజాల వ్యాప్తికోసం, కులనిర్మూలనా లక్ష్యంతో దేశమంతటా తన ప్రచారాన్ని సాగిస్తున్న మేధావి చంద్రయ్య గారు. అంబేద్కర్ 1927 లో స్థాపించిన ఆలిండియా సమతా సైనిక దళ్ పగ్గాలను చేపట్టి, దళిత ప్రజానీక హక్కులకోసం శ్రమిస్తున్నారు ఈ తెలంగాణా ముద్దు బిడ్డ.



## టి. రమేష్

జనవిజ్ఞాన వేదిక నాయకునిగా, ఏ.ఐ.పి.ఎస్.ఎన్. ఉపాధ్యక్షునిగా తెలుగు టీవీల ద్వారా శాస్త్రీయ స్పృహను చాలా బలంగా ప్రచారం చేస్తున్న రమేష్ గారు ఒక నిబద్ధత గల ప్రజా సైన్సు ఉద్యమకారుడు. ప్రస్తుతం 'యాంటీ సూపర్‌స్టిషన్ ఫోర్స్'ను స్థాపించి తన లక్ష్య సాధన లో తలమునకలుగా వున్నారు.

# మానవ వికాస వేదిక

## తెలంగాణా

# 3 వ రాష్ట్ర మహాసభలు

సమయం

**2019, డిసెంబర్ 14, 15 తేదీలు**

సభా వేదిక

**శ్రీ సాయిరూప గార్డెన్స్ ఫంక్షన్ హాల్,**

జమ్మికుంట రోడ్, హుజురాబాద్, కరీంనగర్ జిల్లా.

---

**14-12-2019 కార్య క్రమం**

**ఉదయం 10.00 గంటలకు సాంస్కృతిక గీతావళి**

సమర్పణ : మానవ వికాస కళా మండలి

**10:30 గంటల నుండి మహాసభల ప్రారంభోత్సవం**

ఆహ్వానం : **బి. రమేష్,** జిల్లా ప్రధాన కార్యదర్శి, మా.వి.వే., కరీంనగర్

సభాధ్యక్షుడు : **బి.జార్జి,** రాష్ట్ర అధ్యక్షుడు, మా.వి.వే.

ముఖ్య అతిథి : గౌరవనీయ **ఈటల రాజేందర్,** రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి

స్వాగతోపన్యాసం : **ఆవునూరి సమ్మయ్య**, మహాసభల ఆహ్వానసంఘం

ప్రారంభోపన్యాసం : **డాక్టర్ సిహెచ్. మోహనరావు,** సుప్రసిద్ధ శాస్త్రవేత్త, డైరెక్టర్ (రిటైర్డ్), సి.సి.ఎం.బి., హైదరాబాద్

సందేశం : **బి.సాంబశివ రావు** , కేంద్రకమిటీ అధ్యక్షుడు, మా.వి.వే.
**ఎం.ఎస్.ఎన్.మూర్తి,** కేంద్ర ప్రధాన కార్యదర్శి, మా.వి.వే.

మిత్ర సంఘాల సందేశాలు, పుస్తక ఆవిష్కరణలు

భోజన విరామం